

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 12 జూలై 2025 పేజీలు : 10

## పాత కక్షలే కారణమా



- మానవత్వం మంట కలిసిన వేళ
- అతి కిరాతకంగా కళ్ళు సీసాతో పొడిచి అన్నను చంపిన తమ్ముడు
- వసూరాం తాండ లో విషాదం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్

## సిఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

- పి ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్
- సిఎస్ఆర్ నిధుల వినియోగానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు
- ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశమే పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి
- జిల్లాలోని భారీ, మధ్యతరహ,. చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి
- సి ఎస్ ఆర్ నిధుల వినియోగానికి నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాలి
- సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్య సౌకర్యాల మెరుపుకు ప్రత్యేక చర్యలు



## అప్రమత్తతే శ్రీ రామ రక్ష

- వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు
- జాగ్రత్తలు తప్పనిసరి
- జగదేవపూర్ ఏఈ శివశంకర్

3



విద్యుత్ ప్రమాదాలతో మనుషులు మూగజీవాల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వానకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగి పడడం విద్యుత్ లైన్లు తెగిపడడం తీగలు కిందికి వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులో నిమగ్నమయ్యారు. కాగా వ్యవసాయ బావుల మోటర్లు స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల భారీ నుండి రక్షించుకోవచ్చని వివరిస్తున్నారు.

# గుంతల రోడ్డు ప్రయాణానికి గుడ్ బై.

**అందోలు, జూలై 11, (ప్రజా జ్యోతి):** ఏళ్ల తరబడిగా నరకప్రాయంగా సాగిన గుంతల రోడ్డు ప్రయాణానికి ఈ శుక్రవారంతో తెరపడింది. మండలంలోని కన్సాన్ పల్లి గ్రామాన్ని జాతీయ రహదారి 161 కు అనుసంధానించే మార్గంలో బిటి రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ లు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మన గ్రామాన్ని జాతీయ రహదారితో అనుసంధానించే రోడ్డు గతుకల రోడ్డుగా మారి గతంలో ప్రయాణం సాఫీగా సాగేది కాదన్నారు. ఏళ్ల తరబడిగా ఈ గుంతల రోడ్డు ప్రయాణంతో మన గ్రామస్తులు, మన గ్రామం మీదుగా ప్రయాణం సాగించే ఇతర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిని మంత్రి దామోదర రాజనర్సింహ కు వివరించి, బీటీ రోడ్డు మంజూరు కొరకు అభ్యర్థించగా మన గ్రామం పై ఉన్న ప్రత్యేక అభిమానంతో వారు సానుకూలంగా స్పందించి, 02 కిలోమీటర్ల మేర బిటీ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. మన గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు అడిగిన వెంటనే మంత్రి దామోదర మంజూరు చేయడంతో ఈ నాణ్యమైన పాలనలో సాధ్యపడని పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలలో జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఇటీవల గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి దామోదర సహకారంతో మన గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెనుగు మహిపాల్, మొరబోయిన కృష్ణ, మాజీ ఎంపిటిసి బాలయ్య, మాజీ సర్పంచ్ జాను, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న, నాయకులు రమేష్ గౌడ్, నాగార్జున రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోహెడ :** శనిగరం గ్రామం లో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యత్ తో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందిం చారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాటి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రబలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

**సిద్దిపేట :** గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ ఆవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఘనంగా ఆషాడ మాస బోనాలు



**అందోలు, జూలై 11, (ప్రజా జ్యోతి):** జోగిపేట పట్టణంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఆషాడమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో బోనాల పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పోతురాజు, అమ్మవారి అలంకరణలో అలరించారు. ప్రతిఏటా ఆషాడమాసంలో పాఠశాలలో బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. పండగలు మన సంస్కృతిలో భాగం. తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి చదువుతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి కల్చరల్ ఆక్టివిటీస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకించి బోనాల పండుగలో కులమతాలకతీతంగా అందరూ పాల్గొనడం వల్ల మన సంస్కృతి వైభవంగా వెలుగొందుతుందని, దీనిని పాఠశాలలో ప్రతిబింబింప చేసేందుకే కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. పాఠశాల ఆవరణలో నింపిన బోనాలు అమ్మవారికి సమర్పించేందుకు ఊరేగింపుగా బయలుదేరి విద్యార్థినీ విద్యార్థుల ఆటపాటల నడుమ కోలాహలంగా కొనసాగి, దగ్గరలోని అమ్మవారి గుడి వద్ద బోనాలు సమర్పించడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశాల పార్లమెంట్‌లలో మోడీ స్పీచ్

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నమీబియా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమీబియా, ట్రినిడాడ్, ఘానాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమీబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్-టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు.దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు.

# అప్రమత్తతే శ్రీ రామ రక్ష







- వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు
- జాగ్రత్తలు తప్పనిసరి
- జగదేవపూర్ ఏఈ శివశంకర్

**జగదేవపూర్: జూలై 11(ప్రజాజ్యోతి)** విద్యుత్ ప్రమాదాలతో మనుషులు మూగజీవాల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వానకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగి పడడం విద్యుత్ లైన్లు తెగిపడడం తీగలు కిందికి వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులో నిమగ్నమయ్యారు. కాగా వ్యవసాయ బావుల మోటర్ల స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల భారీ నుండి రక్షించుకోవచ్చని వివరిస్తున్నారు. పమాదాలకు గురి కాకుండా వ్యవసాయ పొలాల వద్ద పశువులు రైతులు మృతిచెందిన సంఘటనలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. వర్షాలు పడినప్పుడు ఇతర సమయాల్లో విద్యుత్ తీగలు తెగిపడడం విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా జరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు ఇళ్లల్లో ప్రజలు తీగలపై దుస్తులు ఆరేసినప్పుడు అప్రమత్తంగా ఉండాలి. వర్షానికి తడిసిన గోడలను విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదు. విద్యుత్ సరఫరా ప్రమాదాల సమయాల్లో నెంబర్ 19 12 సమాచారం అందించాలని వివరించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయ బావుల వద్ద మోటార్లు స్టార్టర్లను తడిచేతులతో తాకవద్దు. మోటార్లలో ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమతులు చేయకుండా సంబంధిత మెకానిక్ ను సంప్రదించాలి. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైనప్పుడు రైతులు ప్రజలు విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి. మోటార్ల వద్ద స్టార్టర్లను చెక్ బాక్స్ లల్లో ఏర్పాటు చేసుకోవాలి. వర్షాలకు తెగిపడిన విద్యుత్ తీగలు కూలిన స్తంభాల వద్ద విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఇనుపరేకులకు విద్యుత్ సరఫరా అవకాశాలు ఉన్నాయి. ఇనుప తీగలను దండాలుగా కట్టుకోకూడదు. పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కు తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను వినియోగించాలి. తప్పనిసరిగా ఎర్తింగ్ చేసుకోవాలి. తడిచేతులతో ప్లగ్గులు మోటార్లను ముట్టుకోకూడదు. చార్జింగ్ పెట్టి సెల్ ఫోన్లలో మాట్లాడవద్దు. విద్యుత్ శాఖకు గురైన వ్యక్తిని ముట్టుకోకుండా అతనిని విద్యుత్ తీగల నుంచి వేరు చేసేందుకు కర్ర ప్లాస్టిక్ వస్తువులతో ప్రయత్నించాలి. వ్యవసాయ క్షేత్రాల వద్ద నాణ్యత గల సంపు చెట్లను వినియోగించాలి. ఇంట్లో వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వైర్లు ఫెయిల్ అయిన వాటిని గుర్తించి నాణ్యమైన కొత్తవి వినియోగించాలి. పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగల కంచెను ఏర్పాటు చేయవద్దు. విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం. మోటార్ రిపేర్లు లను ఎలక్ట్రిషన్ తో మాత్రమే చేయించాలి . తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లను గుర్తించి అధికారులకు వివరించాలి. జాగ్రత్తలు పాటించాలి వర్షాకాలం విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ స్తంభాలు కూలడం విద్యుత్ తీగలు తెగిపడటం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి. రైతులు వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన మోటర్ల వద్ద తడిచేతులతో ముట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలి. అతుకులు గల పాత వైర్లకు బదులుగా కొత్త వైర్లను ఏర్పాటు చేసుకోవాలి.

## వర్షాకాలం దృష్ట్యా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్

**హుస్నాబాద్, జూలై 11 ( ప్రజా జ్యోతి):** వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమల కార్యచరణలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో 20 వ వార్డులో స్ప్రే, బ్లీచింగ్ చల్లడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతంలో టైర్లలో, గోళం లో,పాత రంజాన్ లో, పాత కుండలలో, పాత డబ్బాలలో, కొబ్బరి బోండాలలో నిల్వ ఉన్న నీటిని పారబోయడం జరిగింది. ఇంటిలోకి వచ్చే నీటిని క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. అనంతరం రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటిలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని,



వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జి ఆర్ఐ ప్రసాద్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు భవాని, సాంబరాజు, జవాన్ సారయ్య, మెప్మా రిసోర్స్ పర్సన్ వెంకట లక్ష్మి, ఏఎన్ఎం , అంగన్వాడి టీచర్,వాటర్ సప్లై ఇంచార్జి బూరుగు రవి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ నూతన ఎస్సై మానసను సన్మానించి అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**రాయపోల్ జూలై 11 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మానసను శుక్రవారం రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో ఎస్సై మానస ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాయపోలు మండలంలోని శాంతి భద్రతలకు ప్రజల అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలని. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఎస్సై మానస పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని పార్టీల నాయకులు. ఆయా గ్రామాల ప్రజలు సహకారం అందించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి రాయపోల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంగరి స్వామి మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రంగారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజుగౌడ్. సీనియర్ నాయకులు మాదాస్ నవీన్ గౌడ్ జీవన్ రెడ్డి .మురళీ గౌడ్. బ్యాగరి స్వామి మాజీ వార్డ్ మెంబర్ రాజు గౌడ్ , ప్రకాష్ ,స్వామి మైనార్టీ నాయకులు అక్బర్ కళాకారుడు ఇసాక్ , మాసన్ పల్లి రాజు . కనకయ్య పురుషోత్తం సంతోష్, , చింత కింది మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వంద వారాలు పూర్తి చేసుకున్న భజన మండలిని సన్మానించి

అభినందించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

తిమ్మాపూర్ గ్రామ మార్కండేయ భజన మండలి ఘనత



**జగదేవపూర్: జూలై 11(ప్రజాజ్యోతి)** భక్తిశ్రద్దలతో భగవంతుణ్ణి కీర్తించేందుకు, స్మరించేందుకు ఏర్పాటు చేసుకున్నదే భజన. ఈ భజన 100 వారాల పాటు 20మంది భక్తులు జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో క్రమం తప్పకుండ నిర్వహించడం అభినందనీయం అని భక్త బృందాన్ని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 20 భక్తులకు శుక్రవారం దేవాలయంలో సీతారాముల ఫొటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతునికి సేవకు మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదన్నారు. భక్తిశ్రద్దలతో 100 వారాలు భజన చేయడం అభినందనీయం అన్నారు. సన్మాన గ్రహీతలు అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి, హనుమండ్ల కనకయ్య, తలకొక్కుల సత్యనారాయణ, కొంతం లక్ష్మణ్, దేవసాని ప్రభాకర్, వీరబత్తిని ఉప్పలయ్య, వేముల ఐలయ్య, దేవసాని నరేందర్, వడ్లకొండ కిష్టయ్య, తలకొక్కుల వెంకటేశం, కమ్మరి వెంకటేశం, నాయిని మహేందర్, తలకొక్కుల శ్రీశైలం, వీరబత్తిని మల్లేశం, దండు కొండయ్య, అల్లం ఆంజనేయులు, వీరబత్తిని చక్రపాణి, వీరబత్తిని కుమార్, దండు కొండయ్య, మెండే నర్సయ్య, దండు యాదగిరి సన్మానించారు.

# విద్యార్థులు ఉన్నతంగా నిలిపేది చదువు ఒక్కటే






సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ మోసపోవద్దు

**హుస్నాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నతంగా నిలిపేది చదువు ఒక్కటే అని హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కేరళ హై స్కూల్ హుస్నాబాద్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి షీ టీం బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దన్నారు. తెలియని వ్యక్తులు నుండి వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దన్నారు. విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందన్నారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజేందర్, కరస్పాండెంట్ అల్లే శైలేందర్, ఉపాధ్యాయులు, షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డు ప్రయాణానికి గుడ్ బాయ్



**అందోలు, జూలై 11, (ప్రజా జ్యోతి):** ఏళ్ల తరబడిగా నరకప్రాయంగా సాగిన గుంతల రోడ్డు ప్రయాణానికి ఈ శుక్రవారంతో తెరపడింది. మండలంలోని కన్సాన్ పల్లి గ్రామాన్ని జాతీయ రహదారి 161 కు అనుసంధానించే మార్గంలో బిటి రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ లు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మన గ్రామాన్ని జాతీయ రహదారితో అనుసంధానించే రోడ్డు గతుకల రోడ్డుగా మారి గతంలో ప్రయాణం సాఫీగా సాగేది కాదన్నారు. ఏళ్ల తరబడిగా ఈ గుంతల రోడ్డు ప్రయాణంతో మన గ్రామస్తులు, మన గ్రామం మీదుగా ప్రయాణం సాగించే ఇతర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ మంజూరు కొరకు అభ్యర్థించగా మన గ్రామం పై ఉన్న ప్రత్యేక అభిమానంతో వారు సానుకూలంగా స్పందించి, 02 కిలోమీటర్ల మేర బిటీ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. మన గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు అడిగిన వెంటనే మంత్రి దామోదర మంజూరు చేయడంతో ఈ నాణ్యమైన బిటీ రోడ్డును వేసుకుంటున్నామన్నారు. గత 10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో సాధ్యపడని పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలలో జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఇటీవల గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి దామోదర సహకారంతో మన గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెనుగు మహిపాల్, మొరబోయిన కృష్ణ, మాజీ ఎంపిటిసి బాలయ్య, మాజీ సర్పంచ్ జాను, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న, నాయకులు రమేష్ గౌడ్, నాగార్జున రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలో అక్షరాభ్యాసం



**జగదేవపూర్: జూలై 11(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలోమూడోవ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ కళ మాట్లాడుతూ కొత్తగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందుతుందని వివరించారు. కార్యక్రమంలో ఆయా సత్యలక్ష్మీ, మహిళలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిచే కఠిన చర్యలు తప్పవు

యువత గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిస కావొద్దు

రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.



**రాయపోల్ జూలై 11 ప్రజా జ్యోతి** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మానస మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆర్టీవో జారీచేసిన చట్ట ప్రకారమే వాహనాల్లో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించవద్దని, డ్రైవర్ ముందు సీటులో కుడి ఎడమ పక్కన ఎవరిని కూర్చోపెట్టరాదని తెలిపినారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, వాహనానికి సంబందించిన సర్టిఫికెట్లు లేకుండా ఎవరైనా వాహనం నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలను రోడ్డుపై నిలపడం వల్ల ఇతర వాహనాలు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడపరాదని, అలా నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, ఆటోలో పెద్ద శబ్దంతో మ్యూజిక్ పెట్టుకొని ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరైనా సెల్ ఫోనులో మాట్లాడుతూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రాంగ్ రూట్ లో ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారికి జరిమానా విధిస్తామని,ఆటో ముందు సీట్లో డ్రైవర్ పక్కన ఎవరినైనా కూర్చున్నపెట్టుకున్నచో ఈ-చాలన్ ద్వారా జరిమానా విధిస్తామని తెలిపినారు. విద్యార్థులు ఉన్నతంగా ఉన్నత ఆశయాలతో చదువుకోవాలని సూచించారు. యువత గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

# రైతులకు జొన్నలు, మినుముల మినీ కిట్ల పంపిణీ





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 11**ఈ వాన కాలంలో వర్షా బావ పరిస్థితుల దృశ్య రైతులు వరికి ప్రత్యాయమాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డి వి రాజశేఖర్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని రైతు వేదికలో జాతీయ ఆహార పోషక భద్రత పథకం కింద అర్హులైన రైతులకు మినుములు, జొన్నల మినీ కిట్లను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివి రాజశేఖర్ మాట్లాడుతూ.. ఈ వాన కాల సీజన్లో వర్ష బావ పరిస్థితుల్లో వరి పంట వేసుకుంటే నీటికి ఇబ్బంది అవుతుందని వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటలు అయితే తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, మండల విస్తరణ అధికారిని సాహితీ ,సృజన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలే కారణమా

మానవత్వం మంట కలిసిన వేళ

అతి కిరాతకంగా కళ్ళు సీసాతో పొడిచి అన్నను చంపిన తమ్ముడు

వసూరాం తాండ లో విషాదం

సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్



కొల్చారం( ప్రజాజ్యోతి) పేగు బంధం మానవ ఆర్థిక సంబంధాలు విషయాలతో మంటగలుస్తున్నాయి.ఓకే తల్లి కి జన్మించిన అన్నదమ్ములే కొట్టుకొని చస్తున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం మధ్యాహ్నం కొల్చారం మండలం అంసాన్ పల్లి కల్లు డిపో వద్ద జరిగింది. . అంసాన్ పల్లి వసురాం తండా కు చెందిన రామావత్ మంఖ్య (45) ను అతని సోదరుడు మోహన్ కు గ్రామంలోని కళ్ళు డిపో వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ అద్దె డబ్బులు విషయంలో గొడవ జరిగింది. దీంతో మోహన్ కళ్ళు సీసా తో మంఖ్య మెడపై పొడిచి రుమాలతో ఉరివేసి ఇష్టారీతిగా కొట్టాడు. వెంటనే స్థానికులు 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అక్కడ చూసిన డ్యూటీ డాక్టర్ మంఖ్యా మరణించాడని తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు పోలీసుల కథనం ప్రకారం మృతుడు మంఖ్యా మంత్రాలు చేసి తన



కూతురుని పొట్టన బెట్టుకున్నాడని సోదరుడు రామావత్ మోహన్ ఆగ్రహం తో కల్లుసీసాతో చెవి భాగంలో పొడిచి చంపారని దీనికి పాతకక్షలే కారణమని తెలిపారు. పాత-కక్ష్యలు మనస్సులో పెట్టుకొని నా భర్తను చంపాలనే ఉద్దేశ్యంతో టాక్టర్ తో దున్నిన పోలం -డబ్బులు. మరియు పాతవి కక్షలు మనసులో పెట్టుకొని గనేట్ రాయితో మర్మంగాలపై కొట్టడంతో తుది శాశ్వ విడిచారాని మృతుని భార్య పిర్యాదు లో పేర్కొంది. సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ రాజ శేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌడ్ హుటా హుటిన చేరుకొని పరిశీంచారు.అతి కిరాతకంగా అన్నను చంపిన రామావత్ మోహన్ పోలీస్ స్టేషన్ వెల్లి లొంగిపోయాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నల్లవాగు గురుకులంలో వైద్య శిబిరం

: డాక్టర్ ప్రతిభ



**సిర్గాపూర్ జులై 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక డాక్టర్ ప్రతిభ, ఎంపీహెచ్ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య చికిత్స పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల్లో సాధారణ జబ్బు ఉన్న విద్యార్థులకు మందులు, మాత్రలు ఇచ్చి ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఇందులో ఎంపీహెచ్ఏ రామచంద్ర, కృష్ణవేణి, స్టాఫ్ నర్స్ భాను, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బి జే. పి అభిమానులు



**కల్హే ర్. 11.జూలై. ప్రజా జ్యోతి** కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్ల పంపిణి చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఏబీవీపీ సాధారణ కార్యకర్తగా మొదలైన బండి సంజయ్ కార్పొరేటర్, బ్యాంకు డైరెక్టర్ గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా పార్లమెంట్ సభ్యులుగా ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రిగా అంచెలు అంచలుగా ఏదిగారు అని అన్నారు.పార్టీ అభివృధికి కూడా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బీజేపీ పార్టీ ఎదుగుదలకు బండి సంజయ్ కృషి చేశారాని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్, యువ మోర్చా భూంరాజ్, లోకేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 4.34 కోట్లు 3 నెలల వేతనం విడుదల

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 11 జూలై,:** మెదక్ జిల్లాలోని 465 గ్రామ పంచాయతీల యందు పని చేయుచున్న 1535 మల్టీ పర్పస్ వర్కర్స్ 03 నెలల వేతనం 4.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల వేతన విడుదల వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ 465 గ్రామ పంచాయతీల యందు పని చేయుచున్న 1535 మల్టీ పర్పస్ వర్కర్ (ఎంపీ డబ్ల్యూ ) ల పెండింగ్ లో ఉన్న ఏప్రిల్,మే మరియు జూన్ -2025 (3) నెలల వేతనాలు సుమారు 4.34 కోట్లు ప్రభుత్వం వారు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి నిధులు సంబంధిత గ్రామ పంచాయతీల అకౌంట్ ల నందు జమ అయినందున వెంటనే మల్టీ పర్పస్ వర్కర్ సిబ్బందికి చెల్లింపు చేయుటకు గాను సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

# శ్రీసాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ రద్దు.

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా వైద్యాధికారి.




**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 11:** మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీసాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను జిల్లా వైద్యాధికారి రద్దు చేయడం జరిగినది.శ్రీసాయి నర్సింగ్ హోమ్రిజిస్ట్రేషన్ ను ఈనెల 9న రద్దు చేస్తూ డీఎంహెచ్ఓ ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి గత జనవరి 2న అనారోగ్యంతో శ్రీసాయి నర్సింగ్ హోమ్ లో చికిత్స కోసం వెళ్లగా అక్కడి వైద్యులు అందించిన మందులు,వైద్యం వికటించి జనవరి 4న బిక్షపతి మరణించడం జరిగినది.బిక్షపతి మరణంపై శ్రీసాయి నర్సింగ్ ముందు ఆందోళన నిర్వహించగా ఉప వైద్యాధికారి శ్రీసాయి నర్సింగ్ హోమ్ ను తాత్కాలికంగా మూయించేశారు.ఆసుపత్రి నిర్వాకంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా,కోర్టు సూచనల మేరకు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 రూల్స్ (ఆర్ ఆండ్ ఆర్) ప్రకారం శివ్వంపేట శ్రీసాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తూ జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా ఉత్తర్వులు కాపీలను జిల్లా కలెక్టర్,స్థానిక వైద్యధికారికి కూడ అందజేసినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## బీసీలకు 42 రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం చేసిన బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు...

- తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం
- లిరాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మనోహరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి )** బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షణీయం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## బిజిలిపూర్ ఘటనపై ఎస్సీ,ఎస్టీ కమిషన్ ను కలిసిన దళిత సంఘాలు

దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని డిఎస్పిని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 11:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో దళితులపై ఈనెల 9న రాత్రి జరిగిన దాడి ఘటనపై డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించారు. బిజిలీపూర్ గ్రామంలో దళితులపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం జిల్లా ఎస్పీ, తూప్రాన్ డీఎస్పీని ఫోన్ ద్వారా ఆదేశించినట్లు శంకర్ తెలిపారు. సామాజిక బహిష్కరణ చేసే ప్రమాదం ఉన్నదని దళిత సంఘాలు ఎస్సీ,ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా,దళితులకు రక్షణ కల్పించాలని ఎస్సీ,ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసులను ఆదేశించినట్లు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ తొలి ఏకాదశి పండుగ నాడు దళిత యువకులు రాంచరణ్,సాయి వర్ధన్ లు స్థానిక కిరాణా షాపులు వస్తువులు తీసుకొని తిరిగి వస్తుండగా దళితేతరుడైన యువకుడు అనవసరంగా జోక్యం చెసుకొని దూషించి దాడికి పాల్పడ్డారు.విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అన్నదమ్ములైన పెద్దళ్ళో నవిన్ ప్రవిణ్,ప్రభులు యువకున్ని నిలదిసి ప్రశ్నించగా మిగతా మరో 20 మంది దళితేతరులు వాళ్ళపై సైతం దాడి చేశారన్నారు.అడ్డు వచ్చిన దళిత మహిళా పెద్దోళ్ల శ్యామల, పెద్దోళ్ల ఆశయ్యపై దాడి చేసిన విషయాన్నీ కమిషన్ దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా నాయకులు గౌతోజిగుడ చంద్రం,హ్యూమనిస్ట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన సెల్ ఫోన్ల అందజేత




ఎస్సై **రంజిత్ కుమార్ రెడ్డి.** కౌడిపల్లి లో శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న భాధితులకు సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 6 మందికి హరీష్ రెడ్డి,ఎల్లం,షాదుల్లా, ప్రవీణ్,రాఘవేందర్ రెడ్డి,ఆంజనేయులు లకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జన సమూహంలో ఉన్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య



కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 11కౌడిపల్లి ప్రాతమిక పశు వైద్యశాలను మెదక్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని పలు రిజిస్టర్ లు హెచ్ యెస్, బిక్యు, ఎల్ యెస్ డి. వ్యాక్సిన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని పశువైద్య లు సిబ్బంది సమయపాలన పాటించి రైతులు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల,అకాల వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద పశు వులను ఉంచకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ పర్విన్ పాతిమా,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు యూడీఐడీ సదరం శిబిరాలు

: జిల్లా వైద్యాధికారి



సిద్దాపూర్ జులై 11(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో ఈ నెల దివ్యాంగులకు సంబంధించిన యూడీఐడీ (సదరం) ఈ నెల 16, 23, 30 తేదీల్లో క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి తెలిపారు. కావున జిల్లాలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు మాత్రమే శిబిరానికి హాజరు కావాలని జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి కోరారు.

# డ్రై డే ఫ్రైడే ,ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన

? జెడ్పి సీఈఓ ఎల్లయ్య

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 11** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు పరిసరాలలో చెత్తాచెదారం, నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్నా ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు విడుతలవారీగా బిల్లును అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ,ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి నరహరి, తదితరులు పాల్గొన్నారు.డ్రై డే ఫ్రైడే ,ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన? జెడ్పి సీఈఓ ఎల్లయ్య కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 11 ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య పరిశీలించారు. ఈ



సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు పరిసరాలలో చెత్తాచెదారం, నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్నా ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు విడుతలవారీగా బిల్లును అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ,ఏపీఓ పంచాయతీ కార్యదర్శి నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి



పి ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

-సిఎస్ఆర్ నిధుల వినియోగానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు

-ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశమే పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి

-జిల్లాలోని భారీ, మధ్యతరహా,. చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి

-సి ఎస్ ఆర్ నిధుల వినియోగానికి నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాలి

-సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్య సౌకర్యాల మెరుపుకు ప్రత్యేక చర్యలు

**సంగారెడ్డి , జులై 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తన ఛాంబర్ లో , జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమల వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతర చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు. నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులు పై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ మున్సిపల్ పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ లో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు.సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే ప్రతి పనిని ముందుగా పరిశీలించి ఆమోదం తెలిపే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. విద్యాశాఖలో సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలల్లో శానిటేషన్ సౌకర్యాలు టాయిలెట్లు వంటి పనులు చేపట్టాలన్నారు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ఆర్ నిధుల తో చేపట్టే అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు . ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , సి పి ఓ బాలశౌరి , డి సి హెచ్ ఓ సంగారెడ్డి , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , డి ఈ ఓ వెంకటేశ్వర్లు , పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు

## మోసాలను అరికట్టడానికే అంబుడ్స్ మెన్

ఆర్.బి.ఐ సీజీఎం సింగల సుబ్బయ్య




**మెదక్ (ప్రజాజ్యోతి)11 జూలై** :డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన మోసాల విషయంలో పరిష్కరించ దానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ ) రూపొందించిన గొప్పపథకం. అంబుడ్మన్ పథకం అని ఆర్.బి.ఐ సీ.జీ.ఎం సింగల సుబ్బయ్య,తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిజిటల్ మోసాలు, పరిష్కారాలపై వినియోగదారుల హక్కులు ఫిర్యాదు చేయవలసిన విధానాలపై క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్.బి.ఐ సీ.జీ.ఎం సింగల సుబ్బయ్య,ఎల్డిఎం నరసింహమూర్తి మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలలో వినియో గదారుల ఫిర్యాదు లను పరిష్కరించడం.డిజిటల్ మోసాల గురించి అవగాహన కల్పించడం.డిజిటల్ మోసాల వలన కలిగే నష్టాల గురించి ,ఫిర్యాదులను ఎలా దాఖలు చేయాలో . ఆర్.బి.ఐ అంబుడ్స్మన్ పథకం గురించి ,.వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతల గురించి ,.డిజిటల్ లావాదేవీలలో భద్రతా చర్యల గురించి సుదీర్ఘంగా వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఉమాదేవి వినియోగదారుల విద్య మరియు రక్షణ శాఖ జనరల్ మేనేజర్ శ్రీమతి దీప్తి బ్రిజాజ్, డీ.జీ.ఎం కళ్యాణ్ చక్రవర్తి, జి.ఎం ఎఫ్. ఐ .డి. డి సుప్రభాత్, ఏజీఎంలు కిరణ్ ,శ్రావ్య, నాబార్డ్ డి. డి. ఎం కృష్ణ తేజ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు




**రాయికోడ్ జూలై11( ప్రజా జ్యోతి)** రాయికోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, డైరెక్టర్ జీ విట్టల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమన్న, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహంకాళి ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి తినిపించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షునికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గ శ్రీనివాస్,నాయకులు చరణ్, తిరుమల శ్రీకాంత్, రాజకుమార్,గువ్వ సురేష్,తదితరులు పాల్గొన్నారు.